# పశ్చాత్తాపం

చీకటి కొయ్యను వెలుగు రంపం కోస్తూంది.

రాత్రంతా అల్లకల్లోలమైన ఆలోచనలు మనసుని కవ్వంలా చిలికేయటంతో నిద్రపట్టలేదు.

నిద్రపట్టని వాళ్ళు నల్గురే నన్నాడు. "విదుర" నీతుల్లో కామంధుడు, డబ్బు పోగొట్టుకున్నవాడు, దాన్ని దొంగిలించాలని చూసిన వాడు, తృప్తిలేనివాడు.

వీటిలో నేనే కోవకు చెందుతాను?

బహుశా చివరి వాడినేమో!?

ఔను నాకు తృప్తిలేదు.

నిజానికి మనిషి రెండురకాల మనస్తత్వాలు జీర్ణించుకున్న స్వార్థ జీవి. అవకాశవాది...అసంతృప్తి పరుడు.

వర్షాకాలంలో చిత్తడిగా వున్న వాతావరణాన్ని ఛీత్కరించుకుని ఎండాకాలమే నయమనుకుంటాడు. అదే మనిషి ఎండాకాలం రాగానే ఆ ఉక్కకి ఉస్సురని నిట్టూర్చి-వర్షాకాలమే మిన్నగా భావిస్తాడు.

అటువంటి ద్వంద్వ నీతి గల మనిషిలా ఆలోచించే వాడినే నేనూను.

రెండు నెలల క్రితం-మామయ్య తన పలుకుబడి ఉపయోగించి-ఎమ్మెల్యే గారితో చెప్పి మా సమితిలోనే దగ్గర ఊళ్లో టీచర్‌గా ఉద్యోగం వేయించాడు.

అంత కాలం నిరుద్యోగంతో అతలాకుతలమైన మనస్సులో హరివిల్లు విరిసింది.

"ఒరే! మన ఊరికి రెండుమైళ్ళ దూరం అగ్రహారం. అక్కడే స్కూలు ఉందిట. వర్షాకాలంలో తప్ప ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు. రెండుమూడు నెలలు ఓపిక పడితే మనూరు బదిలీ చేయిస్తాను." అని నన్ను ఉద్యోగంలో చేర్పాడు మామయ్య.

నాకా క్షణంలో ఉద్యోగస్తుడ నైనా నన్న గర్వం సంతృప్తి తప్ప దూరమనేది ఇబ్బందిగా తోచలేదు.

అసలు చిన్నతనం నుండి యిబ్బందుల్లోనే గడిపాను.

పదవ తరగతి పాసయినాక నెత్తిమన్న జూనియర్ కాలేజీకి నడిచి వెళ్ళి ఇంటర్మీడియట్ అవగొట్టాను. తదుపరి విజయనగరంలో సింహాచలం వారి సత్రం మెతుకులు కతికే బి. ఏ బి. యిడి చేసాను.

ఆ తర్వాత నాన్నకి పక్షవాతం రావటం-అన్నయ్య ఆకస్మిక మరణం నా జీవితంలో గోటిమీద రోకటి పోటులైనాయి

కె.కె. రఘునందన

అయితే ఇంతగా ఇబ్బడి ముబ్బడిగా నెట్టుకొచ్చిన జీవితంలో ఉద్యోగం కొంత ఉపశమనం కలిగించిన మాట సత్యదూరం కాదు. కానీ అసంతృప్తి తామరాకు మీద నీటిబొట్టులా నిలువక జారిపోయింది.

దానికి కారణం-ఇంటి పరిస్థితులకు అనుకూలంగా లేని ప్రదేశంలో నన్ను



అపాయింట్ చేయటం-మావారసత్వం అయిన అయుర్వేదం వైద్యాన్ని చూసుకోవలసిన బాధ్యత నాపై ఉండటం వల్ల ఉదయం వెళితే కాని సాయంత్రంకి కానీ తిరిగి రావటాన్కి వీలు పడక పోవడం లో ఇరుకు సమస్యలా బాధించింది.

ఈ విషయమై రెండుమూడు సార్లు నా బదిలీ విషయం మామయ్యకు గుర్తు చేసాను.

ఒరే! ఈవేసంగి సెలవుల తర్వాత "షఫ్లింగ్స్" ఉంటాయిట అందులో నిన్ను యిరికించి మనూళ్లో వేస్తారుట మరో రెండు నెలలు ఓపిక పట్టు అని నన్ను ఓదార్చాడు మామయ్య. రెండు నెలలు కష్టమ్మీసుకుని గడిపాను.

తర్వాత నాకు తెలిసిన ఓ టీచర్ "ఏమండీ! మీరేమైనా బదిలీ విషయంలో ప్రయత్నిస్తున్నారా! లేదా! ఈ పది రోజుల్లోనే వారికి తెలిసేటట్టు లోపాయికారీగా ట్రాన్స్ఫర్ లిస్టు తయారు చేస్తారుట. అన్నారు తెగకలవర పాటుగా!

నాలో మరింత గాబరా పెరిగింది. అదే విషయం మామయ్యకు చెప్పిన నేను ఆ సాయంత్రం ఎమ్మెల్యే గార్ని కలిసిన మామయ్య నన్ను నిబ్బర పరిచాడు...

అయితే ఇదో రోజునాడు నాలో ఆ నిబ్బరం సన్నగిల్లిపోయింది. దానిక్కారణం మా యూనియన్ సెక్రటరీ వద్ద నేను చూసిన బదిలీల జాబితా!

అందులో నాపేరు ఎక్కడా కనిపించలేదు. ఎందుకిలా జరిగిందో నాకెంత మాత్రం అర్థం కాలేదు.

మామయ్య అబద్ధం ఆడడే!

ఈ విషయంలో మామయ్యని నిందీసాను.

రెండో లిస్టు ఉండని సమాధాయించాడు అదీ వచ్చింది!

నాపేరు లేకపోవటంతో రాజకీయ నాయకులకు రెండు నాలుకలన్న మాట రుజువైంది.

నేను ఎంతగానో కావాలని ప్రయత్నించిన నా'నేల'ని ఎవరో ఆక్రమించేసారు.

బంగారం లాంటి అవకాశం చేజారి పోయింది. మళ్లా చాలా కాలందాకా బదిలీ ప్రసక్తి ఉండదు.


"ఏమండి ఎమ్మెల్యేగారికి, మీ మామయ్యగార్కి బాగా దోస్తు కదా! మీఊళ్లో మీకు వేయించలేరా ఆమాత్రం..." అంటూ ప్రశ్నలు...అందులో వెక్కిరింతలు...వేళాకోళాలు...

పెదవులు పలుకరించి నాసటితో వెక్కిరించే వ్యక్తులు పెక్కు. ఆ ఆక్రోశంతో మరెందుకని డైరెక్టుగా ఎమ్మెల్యే గారినే కలిసాను.

ఆయన నాబాధలోని అర్థం గ్రహించి-"మీమామయ్యతో చెప్పాగదా! ప్రస్తుతం తప్పని పరిస్థితుల్లో రామరాజుని ఓ. టి. బి. పేషెంట్ని వేయవలసివచ్చింది. అతను బతకటం కల్లో మాట అందుకే అతనెలాగూ ఒహా కష్టేస్తే నువ్వు మీ ఊళ్లో స్థిరంగా ఉండిపోవచ్చు." అని చెప్పారు.

నివ్వెర పోయాను.

ఇంటికెళ్లాక నా ఆలోచనలన్నీ రామరాజు మీదకే మళ్లాయి. రామరాజు పద్దెనిమిదేళ్ల సర్వీసున్నవాడు. ఒకప్పుడు అందంగా బలిష్టంగా ఉండేవాడు. దురదృష్ట వశాత్తు సంవత్సరం క్రితం టి.బి. ప్రవేశించింది. చాలా మంచి విశాఖపట్నం




వెళ్లమని చెప్పారుట. కానీ ఎవరి మాట తప్పించుకోలేదు. హాస్పిటల్స్ పట్ల రోత, మందుల పట్ల అశ్రద్ధ అతని జబ్బుని తీవ్రతరం చేసాయి.

ఒక్కో మనిషిలో ఒక్కో రకమైన మానసిక రుగ్మతలుంటాయి. మందులు వాడకపోవటం అతని మానసిక రుగ్మత కావచ్చు-ఇది రామరాజు గురించి నేను తెలుసుకున్న వివరాలు.

ఇవి తెలిసి ఎంతో చింతించాను.

ప్రస్తుతం రెండు మైళ్ల నడకని సాగిస్తున్నానంటే రేపోమాపో నేను పుట్టిన నేలపై నేను స్థిరపడ్తాననే. ఆశతోనే!-

తర్వాత రానురాను నాలో రామరాజును గురించిన ఊహలు మొదలైనాయి. నాకింతదాకా అతను తెలీకపోయినా అతను నాకేదో ద్రోహం తలపెట్టినట్లుగా-నేను సిద్ధపెట్టుకున్న అన్నాన్ని కబళించేసినవాడిలా అనిపించసాగింది. అలా ఎందుకు అనిపిస్తూందో నాకు స్పష్టంగా తెలిసిరావటం లేదు.

కొన్నాళ్లు గడిచాయి.

ఒకరోజు రామరాజు జాయిన్ అయి వెంటనే సెలవుపెట్టేసి వెళ్లిపోయాడుట. అతను బ్రతికేలాలేదని మాతూరి పంతులు మాస్టరు చెప్పాడు.

ఎందుకో అవతలి మనిషి జీవితంలో చేదు-ఇవతలి వ్యక్తి మనసులో తీపి పుట్టిస్తుందేమో!

రామరాజు పరిస్థితి గురించి అంతా జాలిగా చర్చించుకుంటుంటే ఆసక్తిగా వినేవాడ్ని.

"రామరాజు గార్కి నయమయ్యే జబ్బే! కానీ చేజేతులా ముదరబెట్టుకున్నాడు ...ఇంకేమిటి బతుకుతాడు!" అని ఎవరైనా నిట్టూర్చితే ఎందుకు నామనస్సు నాకు తెలీకుండా పరమానందం పొందేది.

అతని స్థానంలో నాకు బదిలీకావాలనే స్వప్రయోజనాపేక్ష కారణంగా నాకు అతనిపట్ల పిసరంత జాలి కూడా ఈ పిడికెడు గుండెలో పుట్టలేదు మరి.

ప్రతీ మనిషీ తనకోసమే ఆలోచిస్తాడు. తప్ప ఇతరుల సౌభాగ్యాన్ని సుఖాన్ని కాంక్షించడు....కొన్ని కొన్ని సమయాల్లో తన స్వార్థానికి-అయిన వాళ్ళని

కూడా త్యజించుచున్నాడు అదే మనిషిని ద్విపాద పశువుని చేస్తుంది

అటువంటిది-నేను నా సౌకర్యం కోసం-ఎవరో నాకింత కాలం తెలీని ఒక వ్యక్తిపై ... అనేక విషయాల్ని యోచించటం ఏమాత్రం అసందర్భం కాదనిపించింది

గతం పీడాను.

రాత్రంతా ఓ... విధమైన యోచనల తో గడిపాను. కళ్లు మండుతున్నా లేచాను.

శ్రీమతి బెడ్ కాఫీ అందించింది.

"ఏమండీ సెంటర్ క్లాసు వుంటే? అలస్యంగా లేచారు! మిమ్మల్ని చూస్తే జాలి వేస్తూంటుందండీ! మీరేమో రెండుమైళ్లు నడిచివస్తూంటారు. నేనేమో, హాయిగా యింట్లో కూర్చుంటున్నాను. ప్చ్! మీబదిలీ విషయం ఏమైంది? అయినా ఆ జబ్బు బ్యాడ్జి వేసే బదులు మిమ్మల్ని వేస్తే పోయేదిగా! ఇప్పుడు మానూర్లో పిల్లలకి చదువులు చట్టు బండలైనాయి ఒక్క రోజు చెప్పిన పాపాన పోలేదు. దీంట్లో ఏదో లొసుగుంది!" అని మరోసారి సమస్యని కెలికింది.

శ్రీమతి మాటల్లో తప్పులేదు. రామ రాజు లాంటి వాళ్ని ఎక్కడ వేసినా ఒక్కటే?

కానీ అన్నింటికీ రాజకీయనాయకులదే తుదితీర్పు!

స్నానపానాదులు గానిచ్చి సెంటర్ క్లాసుకి బయలుదేరేను.

సెంటర్ క్లాసంటే-మేస్టర్లంతా కలిసి ఒకచోట సమావేశమై బోధనా పద్ధతులు పై చర్చించుకోవటం. కానీ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బయలుదేరిన ఉపాధ్యాయులమైన మేమంతా-ఎవడికి ఇంక్రిమెంట్ ఎప్పుడో? డి.ఏ.ఎరియర్స్ ఏనెల్లో డ్రాచేస్తామో! ట్రిబ్యునల్ తీర్పులు ప్రభుత్వం అమలు చేస్తుందో లేదో...ఎల్టీసీకి గ్రాంటు శాంక్షన్ ఔతుందో లేదో...ఇదేగొడవ.

డబ్బు గొడవ... అతర్వాత టీలు త్రాగటం...అంతే జనగణమన...

ఆరోజు కూడా యివే చర్చలు.

"ఏమండీ! రామరాజుగారని ఒకాయన్ని వేసారు కదా! ఏ సెంటర్ క్లాసుకి రాలేదే!" అడిగాను ఉండబట్టక.

"ఇంకేంవస్తాడు లెండి? పాపం! ముక్కు నుంచి ప్రాణం!" దీనంగా పలకాడొక టీచర్!

"అయ్యో! అలాగా" పైగో అన్నానే కాని మనస్ఫూర్తిగా కాదు.

ఇది విన్నాక నా అణువణువునా ఆశా కిరణాలు సోకాయి. తేజోవంతమైన ఆలోచనల్ని పునర్నిర్మితం చేసాయి. చెప్పలేని ఉత్సాహం పొంగు కొచ్చింది.

రామ రాజు చనిపోవటమే జరిగితే నేను బదిలీ కావటం ఖాయం అని శాంతయ్య ఆసాయంత్రం చెప్పటంలో నా హృదయంలో ఒక విధమైన సంతృప్తి హాయి నిండాయి.

ఆరోజు రాత్రి ఆనందంతో నిద్ర నాదరికి రాలేదు.

అర్ధరాత్రి ప్రాంతంలో ఎవరో తలుపు తట్టినట్టయింది. ఎవరని అడిగి తలుపు తెరిచాను.

ఎదురుగా శాంతయ్య!

నేను ప్రస్తుతం పనిచేసే ఆగ్రహారంలో ఓపేదరైతు.

"ఏం రామయ్యా! ఇంత రాత్రి

వచ్చావు. ఏమిటి సంగతి?"
వృత కనపరిచాను.

"బాబయ్యా! తమరు పెంటేసుకుని ...రి రావాలి" అందోళనగా చెప్పాడు.

ఏదో ప్రమాద పరిస్థితిలో వున్నట్టుగా ...వని ముఖంలోని-అ ప్రసన్నత.... స్వేద బిందువులు పేరుకోవటం సాక్ష్యంగా నిలుస్తున్నాయి.

...టు వేసుకుని శాంతయ్యతో పాటు ...సాగాను. రోడ్డుమీది కెళ్ళాం.

"నేను షిఫ్టునారం నుండి వస్తున్నా. ... లారీవాడు సైకిల్ని గుద్దేసాడు. ... బాబు! పొంకల్లోకి తుళ్ళి ...డు. పదండి ఇద్దరం సాయం పట్టి ఆసుపత్రికి చేరుద్దాం!" అన్నాడు శాంతయ్య.

రోడ్డువారగా వున్న ముళ్ళ పొదల ...లో పడి వున్నాడు. వీధి దీపపు వెలుగులో అస్పష్టంగా అతని గాయాలు ...రగా మెరుస్తున్నాయి.

"రా శాంతయ్యా! మనం ఏక్సిడెంట్ అయిన మనిషిని కదప కూడదు తర్వాత ...దాని కొకటి జరిగితే పోలీసుల ...వ..., అన్నాను ముందు జాగ్రత్తగా.

"బాబూ! తమరిలా కొట్టి పారేయ ...కండి....పాపం! కొనప్రాణంతో కొట్టుకుంటున్నాడు ఈ చెనం తీసుకెళ్తే బతుకుతాడు సాయంపట్టండి... ఇద్దరం ఆసుపత్రికి చేరుద్దాం," అన్నాడు ...గా

శాంతయ్య ఇంత తాపత్రయ పడ్తున్నాడంటే ప్రమాదంలోకి గురైనవాడు ...వుంచ అతనికి అయినవాడై వుంటా ...ని ఊహించి నా సాయం అందించాను

వెంటనే ఆ యువకుడి తలవైపునేను కాళ్లవైపు శాంతయ్య పట్టుకుని-అక్కడికి రెండుకిలోమీటర్ల దూరంలో ఉన్న నెల్లిమర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాం!

డాక్టర్ పరిస్థితిని అవగాహన పరుచుకుని మొదట ప్రాథమిక చికిత్స జరిపి తెలివి రావటానికి ఇంజక్షన్ చేసారు.

"మరొక మూడుగంటల్లదాకా అతనికి తెలివి రాదు ప్రాణభయం లేదు" అని చెప్పిన మాటలతో శాంతయ్య ముఖమండలంలో తారట్లాడుతున్న నీలినీడలు కొంచెంగా మాయమైనాయి.


బయట వరండాలో మేమిద్దరం బెంచిపై కూర్చున్నాం. "బాబు! మిమ్మల్ని అర్థరాత్రి లేపి అనవసరంగా నిద్ర పోగొట్టాను. క్షమించండి." అన్నాడు నామీద కృతజ్ఞత భావం కురిపిస్తూ.

"పోనీలే! శాంతయ్యా! దానికేముంది మనిషిగా నావిధి. నిద్ర పోతేపోయింది. నీ మనిషి బతికాడు అంతేచాలు...అసలు ఈకుర్రాడు నీకేమౌతాడు..." అడిగాను కుతూహలంగా!

నాకా! "వింతగా అడిగాడు శాంతయ్య"

"ఔను నీకే...ఆకుర్రాడు నీ అయినవాడా!" ప్రశ్నించాను.

"నాకా! అప్పే అసలా కుర్రాడు నాకేమీ అవడు. ఎదరవంటో బ్రతుకున్న వాడు. చూస్తూండగానే గాతుకం జరిగింది. ప్రేనం కొట్టుకు లాడిపోతుంటే నేనూరుకోలేకపోయాను. తోటి మనిషిగా సాయం చేయాలనిచూసాను. మీరే సెప్పండి బాబయ్యా! అలాగ ఒక ప్రేనం గింజుకులాడిపోతుంటే మనసెలా ఒప్పుద్ది' అందుకే కుర్రాడు బతకాలని దేవుణ్ణి




వేసుకున్నాను...." అన్నాడు.

అతని మాటల్లో మానవత్వం-సుఖంలో అమాయకత్వం స్పష్టంగాద్యోతకమైనాయి.

ఒక్కసారిగా నా హృదయంలో-సంచలనం... అంతరంలో సంఘర్షణ...

ఆక్షణంలో నాకనుల ఎదుట రామరాజు దైన్య పరిస్థితి నిలిచింది.

వాస్తవానికి తానెంత నీచంగా ఆలోచించాడు.

తన స్వార్థం కోసం...స్వలాభాపేక్ష కోసం- ఒకనాటి ఉపాధ్యాయుడు చనిపోతే తనా ప్రదేశంలో స్థిరపడవచ్చునసుకొని-అతని అనారోగ్యానికి పైశాచిక ఆనందం అనుభవించాడు.

కాని శాంతయ్య అలాకాక తనకొడుకు ఏమీకాక పోయినా కొడిగట్టుకుపోతున్న ప్రాణజ్యోతిని నిలబెట్టాలని పైనున్న భగవంతుడ్ని మనసారా ప్రార్థించాడు.

నేనెంత చదువుకున్నాను....విజ్ఞానాన్ని సంపాయించాను. శాంతయ్య నిరక్షరాస్యుడైనా కానీ నాకున్న మహోన్నత శిఖరాన్ని అధిరోహించిన సంస్కారుడు.

నాతల నేలకు కొట్టుకు చావాలనిపించింది.

కళ్ళు జలపూరితాలైనాయి.

పశ్చాత్తాపంతో దహించుకు పోయింది మది.

కుంచించుకుపోయిన మనస్సుని విశాలం చేసుకోడానికి ప్రయత్నించాను.

డాక్టర్ కుర్రాడికి తెలివి వచ్చిందని చెప్పాక ఓసారి అతన్ని చూసి శాంతయ్యతో చెప్పి వచ్చేసాను.

ఇంటికి రాగానే శ్రీమతి-"డాక్టర్ సుందరరామయ్య ఉత్తరం వ్రాసారండి" అని యిచ్చింది.

ఉత్తరం చదివాను.

సుందరరామయ్య గార్కి నాకు ఎంతో స్నేహం ఉండేది. ఆయన కథలు కూడా వ్రాసేవాడు. ఆయనకి తొలి పాఠకుడ్ని నేనే ఉండేవాడ్ని. ప్రస్తుతం హైద్రాబాదులో టి. బి. స్పెషలిస్టుగా పని చేస్తున్నానని వ్రాసారు.

ఆ ఉత్తరం నా మనస్సులో క్రొత్త వెలుగుని నింపింది.

ఔను! సుందర రామయ్య హస్తవాసి మంచిది.

రామరాజు గార్ని కలసి నచ్చచెప్పి వెంటనే హైదరాబాద్ తీసుకెళితే!

నా ప్రవృత్తిలో పరివర్తన కలిగింది.

రామ రాజు ఆరోగ్యవంతుడైతే బాగు ణ్ననిపించసాగింది.

వెంటనే నా మనోభిప్రాయాన్ని అమలు పరచాలని రామరాజుండే నెల్లిమర్ల వెళ్లాను.

మొయిద జంక్షన్ దగ్గర విపరీతమైన జనం వస్తున్నారు మా ఊరి పంతులు మేస్టరు కనిపించాడు.

"ఏమిటైంది!" ఆదుర్దా!

"పాపం! రామరాజు మేస్టారు ఈ లోకం విడిచి వెళ్లారు" బాధతో గొంతు బొంగురు పడింది.

"ఆఁ!" అప్రయత్నంగా నా కళ్ళ లోంచి వడివడిగా కన్నీటి ప్రవాహం.

బ్రతికి వున్నంత కాలం రామరాజుని చూడలేక పోయినాను. చనిపోయినాక చూడటం జరిగింది.

"ఇప్పుడు చెంపలు గుద్దుకో...చచ్చి పోవాలని కోరుకున్నావు. కదా, ఒక ప్పుడు" అంతరాత్మ గతంని నా హృదయంలోకి తెచ్చి వెర్రి కేకలేస్తూంది.

నేను తిరిగి యింటికి చేరాను.

నన్ను పశ్చాత్తాపం బడబాగ్నిలా కాల్చసాగింది.

ఒక వారం అనంతరం మామయ్య యింటిలో నేనుండగా ఎమ్మెల్యేగారు వచ్చారు!

"ఏమోయ్! రామరాజు చచ్చిపో యాడు తెలుసా! ఇంక నీ బదిలీకి అడ్డు లేదు...పదిహేను రోజుల్లో నువ్వు మా ఊళ్ళో వుంటావు!" అని నవ్వుతూ చెప్పారు.

"ప్లీజ్ దయచేసి నన్ను బదిలీ చేయకండి! నేను అగ్రహారం లోనే ఉంటాను..." దృఢంగా చెప్పి-మరి అక్కడ వుండలేక వడివడిగా రోడ్డుకి వెళ్ళిపోయాను.



5-4-88 విజయవాడ హోటల్ మనోరమలో పుణ్యస్త్రీ చిత్రం ఇష్టాగోష్ఠి సమావేశంలో ప్రసంగిస్తున్న చిత్రరచయిత-సాయినాథ్, నిర్మాత: కె. వెన్రెడ్డి సభాధ్యక్షులు: పోలవరపు సూర్యప్రకాశరావు, దర్శకులు: పి.ని.శెట్టిర విర్రాజు,